మానవతా దృక్పథంతో సమస్యలను పరిష్కరించాలి

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం (పీజీఆర్ఎస్)లో వచ్చిన సమస్యలను మానవతా దృక్పథంతో ఆలోచన చేసి పరిష్కరించాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి 108 మంది అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోభిక, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ డా. పి. ధర్మచంద్రారెడ్డి, డీఆర్డీఏ పీడీ ఎం. సుధారాణి భాగస్వామ్యం అయ్యారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి అర్జీని ఆన్ లైన్ నందు నమోదు చేయడం జరుగుతుందని, సమస్య పరిష్కారం ఏ దశలో ఉందో సెల్ ఫోన్ కి మెసేజ్ ద్వారా అర్జీదారునికి తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. కావున అర్జీల పరిష్కార ప్రక్రియలో ఎటువంటి పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి సమస్యకు నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సంతృప్తే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. పీజీఆర్ఎస్ నిర్వహణ తీరు పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించాలని, దానికి క్షేత్ర స్థాయి అధికారుల నిరంతర సమన్వయం అవసరమని కలెక్టర్ హితవు పలికారు.

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతుల వివరాలు

పార్వతీపురం మండలం జగన్నాధపురం గ్రామ యువత పోటీ పరీక్షలు కొరకు సన్నద్ధమయ్యేలా అవసరమైన పుస్తకాలను ఏర్పాటుచేయాలని కోరుతూ ఆర్. ప్రవీణ్, ఇతరులు వినతి పత్రాన్ని కలెక్టరుకు అందజేశారు. సాలూరు మండలం గున్నమామిడివలస గ్రామంలో ప్రస్తుతం ఉన్న త్రాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్. లోకేష్ అర్జీని అందించారు. పాచిపెంట మండలం గంగన్నదొరకోనవలస గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్, కాలువల నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ. 5 లక్షల నిధులను మంజూరు చేసినప్పటికీ గ్రామ సర్పంచ్, ఎంపీడీఓ అనుమతులు మంజూరు చేయడం లేదని, కావున అనుమతులు మంజూరుపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు. తోటపల్లి రిజర్వాయర్ లో బోటింగ్ పాయింట్ ఏర్పాటుచేసి స్థానిక ఉపాధి కల్పించాలని జి. చిరంజీవి, తోట ప్రసాద్, అల్లు సురేష్, సిమ్మిడి రాజేష్ వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నెం. 1-1లో గల తనకు చెందిన 18 ఎకరాల జిరాయితీ భూమిని వేరే వారు ఆక్రమించుకున్నారని, కావున సమగ్ర దర్యాప్తు చేసి ఆక్రమణదారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పార్వతీపురం మండలం గంగాపురం గ్రామానికి చెందిన పి. ఆదినారాయణ ఫిర్యాదు చేశారు. కొమరాడ మండలం అర్తాం రెవెన్యూ పరిధిలోని 0.3 ఎకరాల కొండ పోరంబోకు భూమిని సాగు చేసుకుంటున్నామని, ఆ భూమికి పట్టాదారు పాస్ పుస్తకాన్ని మంజూరు చేయాలని కోరుతూ కె.కృష్ణందొర వినతిపత్రాన్ని అందించారు. పార్వతీపురం మండలం కొత్తవలస గ్రామానికి చెందిన కొత్త రేషన్ కార్డ్ మంజూరు చేయాలని కోరుతూ పి. సుధ దరఖాస్తును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామపంచాయతీలో మల్లి నాయుడుచెరువు, కూర్మినాయుడు చెరువుల వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో ఎమ్మెల్యే ఎంఎల్ఎన్ ప్రసాద్ సందర్శించి మస్టర్లను తనిఖీ చేశారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పనులు చేయాలని, నిర్దేశిత పని గంటలు చేస్తే ప్రభుత్వం నిర్దేశించిన వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని సందర్శించి ఈనెల 21 నుండి 23 వరకు ప్రత్యేక బృందం గ్రామానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ సెక్రటరీ ధనలక్ష్మి గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి ఆరుగురు ఫిర్యాదు దారులు రాగా, వారినుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్టపరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డిసిఆర్బీ ఎస్సై ఫ్రక్రుద్దిన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర -జియ్యమ్మవలస: మండలంలో నిర్మితమవుతున్న ప్రధాన మంత్రి జన్మాన్ గృహ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని మండల గృహ నిర్మాణ శాఖ ఏఈఎల్ ఉమామహేశ్వరరావులబ్ధిదారులను కోరారు. సోమవారం ఆయన గెడ్డ తిరువాడ పంచాయతీ పరిధిలో గల చిలకల వానివలస గ్రామంలో పీఎం జన్మన్ లబ్ధిదారులను అవగాహన కల్పించి వీలైనంత తొందరగా ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని వారికి తెలియచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద మండలానికి 217 గృహాలు మంజూరు కాగా బిబిఎల్ దశలో 111 గృహాలు ఆర్ ఎల్ దశ లో 36 గృహాలు ఆర్సీ దశ లో 27 గృహాలున్నాయని అన్నారు. ఇంకా ప్రారంభం కానివి 36 గృహాలు ఉన్నాయని పూర్తి అయినవి 5 గృహాలు ఉన్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఉన్నారు.

పటిష్ట భద్రత నడుమ ప్రశాంతంగా తొలేళ్ళ ఉత్సవం



విశాలాంధ్ర-సాలూరు: పట్టణంలో శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఉత్సవం లో భాగంగా సోమవారం సాయంత్రం తొలేళ్ళ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక అల్లువీధి కి చెందిన వారు తొలేళ్ల తొక్కిన క్రతువును ప్రారంభించారు.అక్కడ నుండి గొల్లవీధి,నాయుడు వీధి చేరుకొని అందరూ కలిసి పెదకోమటి పేట గద్దె దగ్గరకి చేరుకున్నారు.గద్దె వద్ద తొలుత అక్యాన వీధి తరువాత అల్లువీధి,గొల్లవీధి,డబ్బీవీధి,మెంటాడవీధి చెందిన భక్తులు తొలేళ్లలో భాగంగా అమ్మవారికి ధాన్యం జల్లి పూజలు గావించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ రాంబాబు పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత నడుమ తొలేళ్ళ ఉత్సవాన్ని సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, మాజీ ఎమ్మెల్యే ఆర్.పి.భంజ్‌దేవ్ లు ప్రత్యక్షంగా తిలకించారు.వీరితో పాటు పట్టణానికి చెందిన ప్రముఖులు ,పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర విప్

విశాలాంధ్ర-కురుపాం: ప్రతీఒక్క గిరిజన గ్రామానికి శాస్వత రహదారి నిర్మిం చటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విప్ ,ఎమ్మెల్యే ,తోయక జగదీశ్వరి అన్నారు. సోమవారం మండలంలోని గుజ్జువాయి నుండి దేరింగ్ పాడు వరకు 2.8 కోట్లు నిధులతో మంజూరైన నూతన బీటీ రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే జగదీశ్వరి భూమి పూజ చేసి, రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, మండల కన్వీనర్ కలిశెటి కొండయ్య, ఎంపీడీవో జె ఉమామహేశ్వరి, సర్పంచ్ నాగేశ్వరరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, నాయకులు రంజిత్ కుమార్ నాయకో, సుబ్బలక్ష్మి, యువరాజ్, శంకర్, ప్రదీప్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు. ..

స్కానింగ్ సెంటర్లపై విస్తృత తనిఖీలు చేపట్టాలి

ఐటీడీఏ పి ఓ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి



విశాలాంధ్ర-సీతంపేట: పాలకొండ డివిజన్ పరిధిలోని స్కానింగ్ కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి వైద్యాధికారులను ఆదేశించారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన పిదప వివరాలను వెల్లడించడం చట్టరీత్యా నేరమని అన్నారు. అటువంటి స్కానింగ్ సెంటర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా సెంటర్ల లైసెన్సులను రద్దుచేయడం జరుగుతుందని హెచ్చరించారు. గర్భస్థ శిశువు స్థితిగతులు, సమస్యలు తెలుసుకునేందుకే స్కానింగులు చేయాలే తప్పా, వీటిని ఆసరాగా తీసుకుని గర్భస్థ శిశు వివరాలు వెల్లడించడం నేరమని పేర్కొన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ (పి.సి.పి.ఎన్.డి.టి) చట్టం అమలుపై డివిజనల్ స్థాయి సలహా మండలి సమావేశం పీఓ, ఐటీడీఏ అధ్యక్షతన ఆయన ఛాంబరులో సోమవారం జరిగింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ పాలకొండ డివిజన్ పరిధిలో 11 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయని, వాటిని ప్రతి మూడు నెలలకోసారి తనిఖీలు చేయాలని అన్నారు. అలాగే రికార్డులను పక్కాగా నిర్వహించాలని, సీసీ కెమెరాలు కచ్చి తంగా వుండాలని తెలిపారు. ఫీజుల వివరాలు అందరికీ కనిపించేలా బోర్డులను ప్రదర్శించాలని ఆదేశించారు. ఆడ, మగా అనే తేడా లేకుండా ముఖ్యంగా జూనియర్ కళాశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు ఉండవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డా. కె.విజయ పార్వతి, సీతంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి .శ్రీనివాసరావు, పాలకొండ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంఓ డా. కె.చిరంజీవి, గైనికాలజిస్ట్ డా. ఆర్.భారతి, చిన్నపిల్లల వైద్యులు డా. రవీంద్ర కుమార్, లీగల్ అడ్వైజర్ వై.లక్ష్మూ నాయుడు, సామాజిక కార్యకర్త పి.బాలరాజు, డెమోలు వై.యోగీశ్వర రెడ్డి, వి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసిల తోనే నియామకాలు చేపట్టాలి

ఎజెఎసి పార్వతీపురం మన్యం జిల్లా కమిటీ

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్ర ప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఎజెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పార్వతీపురం మన్యం జిల్లాలోని ఐటీడీఏ ఎదుట ఆదివాసి సంఘాల ఐక్య కార్యచరణ సమితి (ఎజెఎసి) పార్వతీపురం మన్యం జిల్లా తరపున శనివారం రిలే నిరాహార దీక్ష నాలుగవ రోజు కొనసాగించారు. ఈ నిరాహార దీక్షలో ఇటీవల డిఎస్సీ 2025 మెగా డిఎస్సీలో 881 గిరిజన ప్రాంత పోస్టులు కలిపిన నేపథ్యంలో ఆ పోస్టులును మినహాయింపు చేసి ఐటిడిఎ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఉపాధ్యాయ పోస్టులను ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ఆదివాసిల తోనే నియామకాలు చేపట్టాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సలహా మండలి (టిఎసి) తక్షణమే ఏర్పాటు చేసి రద్దయిన జీవో నెంబర్ మూడు స్థానంలో కొత్త చట్టం తీసుకువచ్చి గిరిజన ప్రాంత ఉద్యోగాలు గిరిజనులకు వచ్చే విధమైన చట్టం తీసుకువస్తామన్న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని, ఈ రిలే నిరాహార దీక్ష సందర్భంగా ప్రభుత్వానికి కోరారు. లేని పక్షంలో ఈ పోరాటం మరింత ఉధృతంగా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ చైర్మన్ కొండగొర్రి ధర్మారావు, ఆరిక నీలకంఠం, సెక్రెటరీ కె. జయన్న, వైస్ చైర్మన్లు దుక్క సీతారాం, ఐ. రామకృష్ణ, ఎ.చంద్రశేఖర్, మల్లయ్య, గిరిధర్, సాయిబాబు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు టి. సత్యనారాయణ, వై.సూర్యనారాయణ, డీఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

సర్కార్ బడుల్లో మౌలిక వసతులు న్యాయమూర్తి పరిశీలన

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుపుతున్న పాఠశాలల లో మౌలిక వసతులను కురుపాం ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సౌమ్య జోస్పిన్ సోమవారం పరిశీలించారు. కురుపాం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను, బాలికల గురుకుల ,కస్తూరిబా పాఠశాల లో మౌలిక సదుపాయాలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం కావాలి : పీఓ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో చేపట్టే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ప్రాజెక్ట్ అధికారి అసుతోష్ శ్రీవాస్తవ అధికారులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబరులో డ్వామా సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉపాధి హామీలో ఉద్యానవన మొక్కల పెంపకం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తద్వారా అధిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎపిడి సురేష్ నాయుడు, 8 మండలాల ఎపిఓలు, ఈసీలు, జెఈలు మరియు ఎపిఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం ప్రదర్శిస్తే క్రిమినల్ కేసు

- సంబంధిత డాక్టర్ పై చర్యలు
- కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్



విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నుండి కెజిహెచ్ లేదా వేరే ఆసుపత్రులకు రిఫర్ చేయు సందర్భంలో అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్య ధోరణి నిర్లక్ష్యధారణతో వ్యవహరిస్తే, ఆ కారణంగా రోగి మరణిస్తే క్రిమినల్ కేసులు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. అదేవిధంగా రిఫర్ చేయడంలో తాత్సారం వహిస్తే సంబంధిత డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం జిజిహెచ్ పని తీరుపై జిజిహెచ్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, చికిత్సల్లో మరణాలు తగ్గించే విధంగా, రిఫరల్స్ తగ్గించేలా చర్యలు తీసుకోవాలని రోగి అవుట్ పేషంట్ గా అడ్మిట్ అయిన వెంటనే రోగికి తగు చికిత్స అందించి అవసరమైతే ఇన్ పేషంట్ గా చికిత్సలు అందించాలని, వైద్యపరంగా చికిత్సల్లో నిర్లక్ష్యాన్ని సహించబోనని హెచ్చ రించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ కేటగిరీల చికిత్సల గురించి వారి లక్ష్య నిర్దేశం, లక్ష్యాన్ని చేరుకోవడంలో వారి కృషి పై ఆరా తీసారు. ఒక రోగికి సంబంధించి పూర్తి డేటా అందుబాటులో ఉండాలని, వారికి రిఫర్ చేస్తే ఇక్కడ పంపిన సమయం, అక్కడ చేర్చుకున్న సమయం కేస్ సీట్ లో విధిగా నమోదు చేయాలని ఎప్పటికప్పుడు రోగి పరిస్థితిపై ఆరా తీయాలని సూచించారు. ఈ విషయమై జేసి 15రోజులకు ఒకసారి సమీక్షించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన వారి వివరాలు, రిఫర్ చేసినప్పుడు మార్గమధ్యలో చనిపోయిన వివరాలు, రిఫరల్ ఆసుపత్రిలో మరణించిన వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. జిజిహెచ్ కు కేటాయించిన అంబులెన్స్ ల వివరాలపై ఆరా తీసిన కలెక్టర్ ఒక అంబులెన్స్ మరమ్మత్తులో ఉందని తెలుసుకుని అంబులెన్సులు అన్ని ఒకటి రెండు రోజులలో నడిచే స్థితికి తీసుకు రావాలని ఆదేశించారు. డిఎంహెచ్ఓ, ఆసుపత్రి పర్యవేక్షకులు, డిసిహెచ్ఎస్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ పరస్పరం సమన్వయంతో పని చేసి గిరిజనుల ఆరోగ్య సమస్యలు పరిష్కారానికి, వారి మరణాలు తగ్గించడానికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జేసి డా. ఎంజె అభిషేక్ గౌడ, ఆసుపత్రి పర్యవేక్షకురాలు డా. విశ్వమిత్ర, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి హేమలతా దేవి, డిఎంహెచ్ఓ డా. సి జమాల్ బాషా ఇతర వైద్య శాఖ కి చెందిన అధికారులు, వైద్యులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా సూర్యనారాయణ బాధ్యతలు

విశాలాంధ్ర-హుకుంపేట: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్ఐగా ఏ.సూర్యనారాయణ బాధ్యతలు చేపట్టారని సీఐ సన్యాసినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ హుకుంపేట ఎస్ఐ గా పనిచేస్తున్న ఎస్ సురేష్ సాధారణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నూతన ఎస్ఐ గా ఏ.సూర్యనారాయణ చార్జి తీసుకున్నారు. అనంతరం నూతన ఎస్ ఐ స్థానిక విలేకరులతో మాట్లాడు తూ గతంలో పాడేరు ఎస్ఐ గా పనిచేస్తూ బదిలీపై హుకుంపేటకు రావడం జరిగిందన్నారు. అంతకుముందు చోడవరం, కేడీ.పేట పోలీస్ స్టేషన్‌లలో పనిచేశారన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం



విశాలాంధ్ర-జి.మాడుగుల: మండలంలోని పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా 12 ఆశ్రమల విద్యార్థులకు గురుకుల పాఠశాల, కొత్తూరు బాలురు-1, గాంధీనగర్ పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు తెలుగు పరీక్షలో 84 మందికి గాను 73 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 11 మంది గైర్హాజరు అయినట్లు ఎంఈవో బాబురావు పడాల్ తెలిపారు.

పిడుగుపాటుకు రాజుపాకలో రెండు ట్రాన్స్ ఫార్మర్లు దగ్ధం



విశాలాంధ్ర-అనంతగిరి: మండలంలోని అనంతగిరి పంచాయతీ పరిధి రాజుపాక గ్రామంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్లు పిడుగుపాటుకు దగ్ధమయ్యాయి పది రోజులు పాటుగా మండలంలో ఈదురు గాలులు మెరుపులతో కూడిన పిడుగులు పడుతున్న నేపథ్యంలో రాజు పాక గ్రామంతో పాటు జియో సెల్ టవర్ కు ఏర్పాటు చేసిన ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ప్రమాదానికి గురై దెబ్బతిన్నాయి ఆదివారం మధ్యాహ్నం పడిన పిడుగు పాటు దెబ్బకు జియో టవర్ కు ఏర్పాటు చేసి ఉన్న ట్రాన్స్ ఫారం పెద్ద శబ్దంతో పేలి రాత్రి నుండి సోమవారం పగలు ట్రాన్స్ ఫారం వద్ద పొగ్గ మంటలు వ్యాపిస్తేనే ఉన్నాయి విషయం తెలుసుకున్న సంబంధిత విద్యుత్ శాఖ సిబ్బంది తొలగించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ మంటలు సెలరేగుతున్నడంతో తొలగించలేదు ఇది ఇలానప్పటికీ గ్రామానికి సంబంధించిన ట్రాన్స్ ఫారం 20 రోజుల క్రితమే ఆ పాటకు దెబ్బతిన్నది అయితే సోమవారం మరో కొత్త ట్రాన్స్ ఫారం అమర్చిచి విద్యుత్ లైన్ కలిపిన వెంటనే పాడైపోయింది లక్ష్మీపురం మీదుగా జియో టవర్ కు కొత్తగా ఏర్పాటు చేసిన లైన్ లో ఈ రెండు ట్రాన్స్ ఫార్మర్లు కూడా ఏర్పాటు చేసిఉన్నరు అలాగే లక్ష్మీపురం నుండి ఏర్పాటు చేసిన పాత విద్యుత్ లైన్ తోనే గ్రామానికి విద్యుత్ సరఫరా చేశారు.

వాహనాలు నడపడంలో అప్రమత్తత అవసరం

ఏఎస్పి నవజ్యోతి మిశ్రా



విశాలాంధ్ర-చింతపల్లి: మండలంలోని రౌ రింతాడ గ్రామ సమీపంలోని చింతపల్లి - నర్సీపట్నం ప్రధాన రహదారిలో ఆదివారం ద్విచక్ర వాహనాన్ని ఆర్టిసి బస్సు ఢీ కొట్టడంతో పెంటపాడు గ్రామానికి చెందిన బైక్ మెకానిక్ నల్లల చంద్రరావు మృతి చెంది, అతని భార్య కృష్ణవేణి, చంద్రరావు సోదరుని కుమారుడు తీవ్ర గాయాల పాలైన దుర్ఘటన నేపథ్యంలో చింతపల్లి ఏ.ఎస్.పి నవజ్యోతి మిశ్రా సోమవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వాహన దారులు పలు జాగ్రత్తలు తీసుకొని వాహనాలు సురక్షితంగా నడపాలని, వాహనదారులు ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని, విధిగా హెల్మెంట్ ధరించాలని, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడవరాదని, పరిమితికి మించి ప్రయాణం చేయరాదని పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు. అదే విధంగా ఆర్ టీ సీ డ్రైవర్లు, లారీలు, టిప్పర్ల డ్రైవర్లు మన్యం రహదారుల లో వేగ నియంత్రణ పాటించాలని సూచించారు. ఇదే క్రమంలో జాతీయ రహదారి విస్తరణ పనుల నేపథ్యంలో నిర్మాణ పనుల సూపర్వైజర్ తిలక్ తో సమావేశమైన ఆయన జాతీయ రహదారి పనులకు సంబంధించి అదేవిధంగా వంతెనలు, మలుపులు వద్ద పాటించవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, ఎస్సై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు మీకోసం..

ఎంపీడీవో ప్రేమ్‌సాగర్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక ఎంపీడీవో ప్రేమ్ సాగర్ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో మండల ప్రజలు పాల్గొని ఫిర్యాదులు అందించి నట్లయితే సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ముజీబ్ ఆయాస శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్పెషల్ డిఎస్సిపై స్పష్టమైన హామీ ఇవ్వాలి

ఆదివాసి డీఎస్సీ అభ్యర్థుల కమిటీ కో-కన్వీనర్ రెయ్యల నాగభూషణం



విశాలాంధ్ర-ముంచంగిపుట్టు: ప్రభుత్వం నియమిస్తున్న మెగా డీఎస్సీలో ఏజెన్సీ ప్రాంత ఉపాధ్యాయ పోస్టులను మినహాయించి ప్రత్యేక డీఎస్సీ ద్వారా నూరు శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసిలతోనే భర్తి చేసేలా నేడు నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి తీర్మానం చేయాలని ఆదివాసి డీఎస్సీ అభ్యర్థుల కమిటీ కో-కన్వీనర్ రెయ్యల నాగభూషణం రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం ప్రకటించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం ఆరు శాతం అమలైతే కేవలం 980 పోస్టులు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదివాసిలకు దక్కుతుందని, ఇందులో 5వ షెడ్యూల్డ్ ఏరియాలో ఆదివాసిలకు కేటాయించాల్సిన సుమారు 3వేల ఉపాధ్యాయ పోస్టులు స్థానిక నిరుద్యోగులు, ఉద్యోగాలు కోల్పోతామని దీంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వల్ల మెగా డిఎస్సిలో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగేలా ఉందన్నారు. ఆదివాసీల డిమాండ్లపై పలు దఫాలుగా రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సి సాధన కమిటీతో చర్చలు జరిపినప్పటికి స్పెషల్ డిఎస్సిపై స్పష్టమైన హామీ ఇవ్వక పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్సి సాధనకై చేపట్టిన రైల్ రోకో కార్యక్రమం సైతం ప్రభుత్వం హామీతో తాత్కాలికంగా వాయిదా వేసామన్నారు. సీఎం చంద్రబాబు పునరాలోచించి ఇచ్చిన హామీల ప్రకారం నేడు నిర్వహించే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆదివాసీలకు అనుకూలంగా నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కోరారు. అప్పటికి స్పెషల్ డీఎస్సిపై స్పష్టత ప్రకటించకపోతే ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముమ్మందు మరింత ఉద్యమాలు ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.

శిథిలమైన చెక్‌డాం లను మరమ్మతులు చేయించండి



విశాలాంధ్ర-కొయ్యూరు : దశాబ్దాలుగా వేలాది ఎకరాలకు సాగునీరందక నష్టపోతున్న తమ గోడు ఏ ఒక్కరూ పట్టించుకోలేదని శిథిలమైన చెక్ డాంలకు కనీస మరమ్మతులైన చేపట్టి ఈ ఏడాది ఖరీఫ్ పంటలు పండించేలా చర్యలు తీసుకోవాలని తీగలమెట్ట, గన్నర్లపాలెం, శరభన్నపాలెం, బట్టపనుకుల, నడింపాలెం గ్రామాల గిరి రైతులు వేడుకుంటున్నారు. కొండల ప్రాంతాల నుండి జీవ గెడ్డ నుంచి వచ్చే నీటితో గత ఇరవై ఏళ్ళ క్రితం కొండ దిగువన ఈ ప్రాంతంలో నిర్మించిన దాదాపు 10 చెక్ డాం లతో వేల ఎకరాలకు సాగునీరు అందతున్నట్టు పలువురు గిరి రైతులు అంటున్నారు.ఈ చెక్‌డాం ల ద్వారా తమ పంటలు సస్యశ్యామలంగా పంటలు పండించే వాళ్ళమని తెలిపారు. గత ఏడేళ్లుగా ఈ చెక్ డాం లు మరమ్మతుకు నోచుకోపోవటంతో కొండ పై నుండి ప్రవహించే నీరాంత చెక్ డాం లు ఉన్న రు చాలా చెక్ డాం లు పాడైపోవటంతో ఆ నీరు చేక్ డాంలోకి చేరలేని పరిస్థితి ఉందని చెబుతున్నారు. వీటిలో చాలా వాటికి బాఢీ వాల్స్, ఏప్రాన్లు, సైడ్ వాల్స్ కొట్టుకుపోయి, ఉండటమే కాక దిగువ నున్న కాలువ గట్లు పోవటంతో అడ్డగట్లు లేక జీవ గెడ్డల నుండి నీరు అందే అవకాశం ఉన్నా చెక్‌డాం లన్నీ శిథిలావస్థకు చేరటంతో మూడేళ్లు గా కనీస పంటలు పండించే అవకాశం లేదని స్థానిక రైతులు రాము ,అమూరు రాజు అంటున్నారు. వీటిని మరమ్మతులైనా చేపట్టాలంటూ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వగా సంభందిత అధికార్లు శిదిలావస్టకు చేరిన చెక్ డాం లను పరిశీలించి ఫోటోలు తీసుకుని వెళ్ళారని, ఈ ఏడాది పంటల సీజన్ కు ముందే వీటిని మరమ్మతు చేయించి ఆదుకోవాలని ఈ ప్రాంత రైతుకు అమూరు రాజు, పలువురు సర్పంచ్ లు అధికార్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT ANAKAPALLI
S.O.P. No. 4 OF 2025
BETWEEN:
Vemulapudi Roopadevi ...Petitioner
AND
Nil ...Respondent
NOTICE TO GENERAL PUBLIC
Whereas the petitioner Vemulapudi Roopadevi has filed the above petition before the Hon'ble Principal Civil Judge (Senior Division) at Anakapalli for granting of succession certificate regarding the assets (i.e SBI Life Insurance Policy, Anakapalli Branch) of her deceased father **Vemulapudi Venkatarao** S/o late Chinnabbai, R/o Antharla Colony, Chinthapalli Village and Post, Chinthapalli Mandal, Visakhapatnam District (erstwhile), Alluri Seetharamaraju District (New) who died on **11-02-2024.**
Notice issued to the General public that incase anybody has any objection for the grant of succession certificate in favour of the petitioner, he/she can file objection to the same on or before **17-06-2025** before the above said Hon'ble court, failing which the petition shall be decided in accordance with law.
This notice is published as per the orders of the said Hon'ble court.
A.Siva Krishna,
Advocate,
Narsipatnam, Anakapalli District.
Mobile No. **7032833214.**

స్థాపితం : 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు
అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతం :
మారేడుమిల్లి
సంప్రదించవలసిన నెం :
డి.యర్రయ్యరెడ్డి, జిల్లా బ్యూరో చీఫ్
7989138129

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
పేజి 2
మంగళవారం 20, మే 2025

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

విశాలాంధ్ర-చింతూరు: దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం శ్యామల వెంకటరెడ్డి భవనంలో జరిగింది. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పల్లపు పెద్ద రాములు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పోడియం లక్ష్మణ్ పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత ఆదర్శవంతమైన నాయకుల్లో అగ్రస్థానం పుచ్చలపల్లి సుందరయ్య.రాజకీయ విభేదాలతో నిమిత్తం లేకుండా ఆయనను అభిమానించేవారు. సంక్షోభంలో కూరుకుపోయిన పెట్టుబడిదారీ వ్యవస్థ ఫలితంగానే రాజకీయ విలువలు సైతం దిగజారిపోతున్నాయి. కమ్యూనిస్టు ఉద్యమం బలహీనపడిన నేపథ్యంలో అత్యంత లాభదాయకమైన వ్యాపారంగం రాజకీయాలు మారిపోయాయి. నేటి రాజకీయ నాయకులు సుందరయ్య సూక్తితో ఆరోజు సుందరయ్య సైకిల్ మీదికి అసెంబ్లీకి పార్లమెంట్ కి వెళ్లిన రోజులు మరొకసారి గుర్తు చేశారు. ఉద్యమంలో ఎక్కడ అడ్డుపడతారని పిల్లల్ని కూడా కనకుండా ప్రజల కోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తెప్పల లక్ష్మయ్య . వీరబోయిన దిలీప్. పాండు నాగార్జున్. కారం సుందరయ్య. తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి పుచ్చలపల్లి సుందరయ్య...

చింతపల్లి: మొట్టమొదటి ప్రతిపక్ష నేతగా భారత పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లిన ఆదర్శమూర్తి దివంగత పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో సోమవారం కార్మిక కర్షక దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య పేదల కోసం బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితమంతా త్యాగం చేశారని. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత పార్లమెంటులో మొట్టమొదటి ప్రతిపక్ష నేతగా సైకిల్ పై పార్లమెంట్ కు వెళ్లారని, నేటి తరానికి ఇది ఆదర్శమన్నారు. గిరిజన ప్రాంతంలో చిన్న చిన్న పనులు చేసుకుంటూ మండల కేంద్రాలలో స్థిరపడిన ఆదివాసి గిరిజనులకు ఇళ్ల స్థలాలు లేనివారికి మూడు సెంట్లు స్థలం. ఇప్పటికే స్థలాలు ఉండి ఇల్లు కట్టుకున్న వాళ్ళకి ఇంటి ల్యాండ్ పొజిషన్ సర్టిఫికెట్ (ఎల్పిసి) పట్టా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఈ సమస్య కోసం పెద్ద పోరాటం చేయనున్నట్లు చిన్నయ్య పడాల్ ప్రకటించారు. జీవో 3 చట్టబద్ధత కల్పించేంతవరకు సిపిఎం పోరాడు తుందన్నారు. 1/70 సంరక్షణ, గిరిజన ప్రాంతంలో టూరిజం పేరుతో జరుగు తున్న భూ దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు చెప్పారు. ఏజెన్సీలో వనరులపై కార్పొరేట్ శక్తుల కన్ను పడిందని, అధికార పార్టీ నాయకుల మాటల్లో నిజం ఉందని లేట రైట్ గ్రానైట్. హైడ్రో పవర్ ప్రాజెక్ట్, పంపు స్టోరేజ్ వంటివి అడవి తల్లి కాలుష్యం జరగకుండా గిరిజనులందరినీ కదిలించి కాపాడుకుంటా మన్నారు. పేదల కోసం పోరాడిన సుందరయ్యకు తాము ఇచ్చే నిజమైన నివాళి ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జికేవీధి మండలం నాయకుడు. గడుతూరి సత్యనారాయణ, అప్పల నరస,. సత్యవతి, భవాని, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో విద్యార్థులకు కథలు పోటీలు

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండల కేంద్రం శాఖ గ్రంథాలయంలో సమ్మర్ విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం గ్రంథాలయశాఖ అధికారిని శెట్టి. సునీత ఆధ్వర్యంలో విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రంథా లయం దేవాలయం తో సమానమని ఆమె చెప్పారు. విజ్ఞానం మరింత పెంపొందించుకోవాలంటే ప్రతి ఒక్క విద్యార్థులు గ్రంథాలయానికి ఆశ్రయించాలని ఆమె చెప్పారు. గ్రంథాలయం లో విద్యార్థులు ఆశ్రయించేందుకు తల్లితండ్రులు తప్పనిసరిగా ప్రోత్సహించాలని ఆమె చెప్పారు. పోటీల్లో గెలుపు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయం శాఖ సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

జడ్పిటిసి సభ్యుడు బాలయ్య

విశాలాంధ్ర -చింతపల్లి: చింతపల్లి పంచాయితీ కేంద్రంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు జడ్పిటిసి సభ్యులకు పోతురాజు బాలయ్య అన్నారు. స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపిటిసి దారలక్ష్మి తో కలిసి రామాలయం వీధిలో ఆదివారం తాగునీటి బోరు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో ఊటగెడ్డ లున్నప్పటికీ త్రాగునీటి సమస్య తీవ్రంగానే ఉంటుందన్నారు. ఈ సమస్య మండల కేంద్రంలో మరింత ఎక్కువగా ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులతో సమన్వయం చేసుకొని త్రాగునీటి సమస్య పరి ష్కారానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నా మన్నారు. అందులో భాగంగానే సాయినగర్ లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, సిఇఒ లతో చర్చించి పది లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. రామాలయం వీధి లో మహిళలు ఎండాకాలం వస్తే మంచినీటి కోసం చాలా 6ఇబ్బందులు పడుతున్నామని తెలుపగా వెంటనే బోరు మంజూరు చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ సహా, ఎంపిపి, ఎంపీటీసీ లు సహకరిస్తే తనకు కేటాయించిన నిధులతో రామాలయం వీధి లో తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం చేస్తానన్నారు.ఇన్నాళ్ళకు తమకు త్రాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు రామాలయం వీధి మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన జెడ్పీటీసీ బాలయ్య కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు నాజర్ వల్లీ, మాజీ వైస్ ఎంపిపి బూసరి కృష్ణారావు, నాయకులు హేమంత్ కుమార్, గ్రామస్తులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

అవినీతి అంతం ... దండకారణ్య విమోచన సమితి పంతం

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ నాయకులారా..! మీ దారెటు.
గిరిజన ఉద్యోగులవైపా ? గిరిజనేతర ఉద్యోగులవైపా.? అధికారుల వైపా.?
సంఘాల ముసుగులో ఉన్న దోపిడీ దారుల భరతం పడతాం.!
డీ ఎల్ ఓ రాష్ట్ర నాయకురాళ్లు కాసులమ్మ, వెంకాయమ్మ

విశాలాంధ్ర -చింతపల్లి: అవినీతి, అక్రమాలకు పాల్పడు తున్న అధికారుల భరతం పట్టడమే లక్ష్యంగా దండకారణ్య విమోచన సమితి (డీ ఎల్ ఓ) రాష్ట్ర కమిటీ తీవ్రంగా స్పందించింది. ఇందులో భాగంగా అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ ఇన్చార్జి డీడీ రజని, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డి లు అటు ఐటీడీఏ ను, ఇటు విద్యావ్యవస్థ ల వినాశనానికి, ఆశ్రమ పాఠశాలల్లో గిరి విద్యార్థుల మరణాలకు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం కావడానికి కారకులైన రజనీ శ్రీనివాసరెడ్డిలను వెనకేసుకొస్తున్న గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం, ఆదివాసీ ఉద్యోగుల పక్షమా, అవినీతి ఆదివాసేతర ఉద్యోగుల పక్షమా! అని ఆ కమిటీ రాష్ట్ర నాయకురాళ్లు కవడం కాసులమ్మ, కాగి వెంకాయ్యమ్మ లు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు కారకులైన పాడేరు ఐటిడిఏ ఇంచార్జ్ డిడి రజిని, సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డిల తీరు ప్రభుత్వ యంత్రాంగం పై దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర కమిటీ ఇటీవల విడుదల చేసిన కరపత్రంలోని అంశాలపై 2025 జనవరి 9న అల్లూరి జిల్లా కలెక్టర్ తో స్వయంగా డి. ఎల్. ఓ, డీ. ఈ. ఓ, డీ.ఎస్. ఓ మిత్ర సంఘాలు గంటన్నర పాటు చర్చించి కరపత్రంలో పేర్కొన్న అవినీతి అధికారుల తీరుపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అవినీతి అనకొండలుగా తయారైన పాడేరు ఐ.టీ.డి.ఏ ఇంచార్జి డీ.డీ రజని, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ల పై ఏ సీ బీ, సీబిఐ లచే విచారణకు దండకారణ్య విమోచన సమితి (డీఎల్ఓ) డిమాండ్ చేస్తుందన్నారు. కరపత్రం విడుదల చేసి డి ఎల్ ఓ చేతులు దులుపుకోలేదని, కరపత్రంపై చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎమ్. ఎమ్. నాయక్, డైరెక్టర్ భార్గవి తో పాటు రాష్ట్ర సి. ఎమ్. ఓ ముఖ్య కార్యదర్శి కార్యాలయానికి నేరుగా ఫిర్యాదు చేసి చర్చించడం జరిగిందన్నారు. కరపత్రంపై స్పందించిన అధికార యంత్రాంగం ఇప్పటికే చింతపల్లి తహసీల్దార్ పై వేటు వేసిందని, చింతపల్లి లో దశాబ్దాలుగా గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న 3.21 ఎకరాల భూమిలో 2.20ఎకరాలు భూమి కాగి వెంకాయమ్మకు ప్రభుత్వం అప్పజెప్పిందన్నారు. పాడేరు ఐటీడీఎ లో అవినీతి అధికారులుగా ఉన్న (రజిని, శ్రీనివాసరెడ్డి) వీరిద్దరిపై రాష్ట్ర అధికారులు చర్యలకు ఉపక్రమిస్తుంటే వీరు నిజాయితీ పరులని, గొప్ప కార్యదక్షులని డి ఎల్ ఓ కు చెందిన కొందరు అధికారులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ కరపత్రం విడుదల సరికాదని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సంఘ నాయకులు ఖండించడాన్ని డీ.ఎల్.ఓ తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. స్కూల్ అసిస్టెంట్స్ ను ఎట్టి పరిస్థితులలో డిప్యూటీ వార్డెన్ లుగా నియమించకూడదని డైరెక్టర్ ఇచ్చిన ఆదేశాలను డీ.డీ రజని తోసి పారేసి ప్రధానోపాధ్యాయుల అధికారాలను తొక్కి పెట్టి యాభై శాతం పై బడి స్కూల్ అసిస్టెంట్స్ ను తనకు నచ్చిన వారిని డిప్యూటీ వార్డెన్లు గా నియమించడం సరికాదన్నారు. ఏ.టీ.డబ్ల్యూ ఓ గా రజని విధులు నిర్వహిస్తున్న మండలాల్లో 15 మంది విద్యార్థుల మరణాలకు ఆమె బాధ్యత వహించాలన్నారు. గత రెండేళ్లుగా 80మంది పైబిలుకు ఆశ్రమ విద్యార్థులు మరణించినట్టు ఆర్ టి ఐ రిపోర్టులో ఐ టీ డి ఏ వారిచ్చిన ఫిర్యాదు నిజం కాదా, విద్యార్థులు మరణిస్తే వార్డెన్ల చేత లక్షల రూపాయలు వసూలు చేయించి వార్డెన్లు, హెచ్.ఎమ్ లను వేధించడం నిజం కాదా అని వారు ప్రశ్నించారు. యాభై శాతం స్కూల్ అసిస్టెంట్స్ సబ్జెక్టు ఉపాధ్యాయులను డిప్యూటీ వార్డెన్లు గా నియమించడం వలన రాష్ట్రంలో పదవ తరగతి ఫలితాలు చిట్ట చివరి స్థానానికి పడిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అరవై శాతం ఆదివాసీ విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించలేకపవడానికి కారణం మీరు పండితురాలిగా భావించే డీ.డీ రజని అని ఆరోపించారు. ఆదివాసీ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో విఫలం అయ్యారని వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులను విధుల్లో వెళ్ళేటట్లు చేసి ఉపాధ్యాయ హక్కులు హరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఇరవై ఐదు నుండి ముప్పై శాతం విద్యార్థుల మెస్ ఛార్జీల్లో వార్డెన్, హెచ్.ఎం ల వద్ద నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, పిల్లలకు నాణ్యత లేని ఆహారం పెట్టడం వలననే విద్యార్థుల మరణాలు సంభవిస్తున్నాయని అటువంటి వీరిపై ఏ.సి.బి లేదా సి.బి.ఐ చేత విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ వార్డెన్ లుగా హుకుంపేట ఇంగ్లీష్ టీచర్ ని తీసుకెళ్ళి జోలాపుపుట్, ముంచంగి పుట్టు ఎల్.ఎఫ్.ఎల్ హెచ్ఎంని తీసుకెళ్ళి వద్దాది మాడుగులలో, ఇలా ఎన్నో అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఆధారాలన్నీ దండకారణ్య విమోచన సమితి (డి.ఎల్.ఒ) వద్ద పక్కా సమాచారం ఉందన్నారు.

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ నాయుకుల్లారా ఇవి మీకు పట్టాదా..?

ఏ.టీ.డబ్ల్యూ. ఓ సీనియరిటీ లిస్ట్ ప్రకారం మొత్తం రాష్ట్రవ్యాప్తంగా 25 మంది ఉంటే 22 వ స్థానంలో ఉన్న ఈమెను డిడి గా ఎలా నియమించారని, ఏ.టీ.డబ్ల్యూ.ఒ లో ఆదివాసులు లేరా? ఉన్న వాళ్ళు పనికి రారని భావిస్తున్నారా? వీళ్ళే కాకుండా డి డి ఇంఛార్జి భాధ్యతలు చేపట్టుటకు అర్హతగల ఆదివాసీ ఉద్యోగులు లేరా..? అని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘ నాయకులను దండకారణ్య విమోచన సమితి (డిఎల్ఒ) గా వారు ప్రశ్నిస్తున్నారు. మన్య ప్రాంతంలో శత శాతం ఉద్యోగాలు గిరిజనులకు కల్పించాలనే నినాదంతో ముమ్మరంగా పోరాటాలు జరుగుతున్న విషయాన్ని మీరు మర్చి పోయి గిరిజనేతరు రాలైనా రజనిని వెనుకేసుకొని రావడం దేనికి సంకేతమని మిమ్మల్ని డీ.ఎల్.ఓ సభ్యులుగా ప్రశ్నిస్తున్నా మన్నారు.

పత్రిక ప్రకటన విడుదల చేసిన ఉపాధ్యాయ సంక్షేమ సంఘ నాయకుల్లారా! మీలో ఒకరున్నారు అతగాడికి నిరంతరం వార్డెన్ పోస్టు కావాలి, అతని భార్య లేకపోతే అతను లేదా ఇద్దరిలో ఎవరికో ఒకరికి వార్డెన్ పోస్టు కావాలి లేదా ఇద్దరికీ కావలి. అంతే కాదు బదిలీల పేరిట సాటి ఉపాధ్యాయుల వద్ద వసూళ్లకు పాల్పడుతుంటాడు, ఇతడి ఆగడాలు కొనసాగలంటే డీ డీ రజని ఇక్కడే ఉండాలని భావిస్తుంది. దీనిపై మీరు ఆలోచించుకోవాలని గుర్తు చేస్తున్నా మన్నారు. వార్డెన్ పోస్టుల గురించి డి ఎల్ ఓ వేచి చూడట్లేదు, డీ.ఎల్.ఓ లో ఉన్న సభ్యులు ఎవరి వద్ద ఎటువంటి చందాలు వసూలు చేయదని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నామన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడే తమరు ఇద్దరు (రజిని, శ్రీనివాసరెడ్డి) మన్య ప్రాంతీయుల మధ్య విభేదాలు సృష్టించడం మాని మన్య ప్రాంతం నుండి తట్ట, బుట్టసర్దుకొని వెళ్లిపోవాలని, లేనట్లయితే ప్రజా స్వామ్య యుతంగా పోరాటం చేసి పంపించేందుకు అన్ని చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరిం చారు. ఉపాధ్యాయ సంక్షేమ సంఘం పేరుతో మీరు దగా కోరులకు సహకరిస్తారా? ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచిస్తున్నామన్నారు. సంఘాల పేరిట దోపిడీ చేస్తున్న వారిని నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. మీలో కొంతమంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా ఉంటూ సెలవు పెట్టకుండానే అక్రమమార్గాల్లో బీఈడీ ధ్రువీకరణ పత్రాలు పొంది స్కూల్ అసిస్టెంట్ లుగా పదోన్నతులు పొంది అర్హత గల ఆదివాసీ ఉపాధ్యాయుల పదోన్నతులకు గండి కొడుతున్న వారి భరతం పట్టేందుకు దండకారణ్య విమోచన సమితి (డిఎల్ఓ) రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

ఇప్పలవలసలో దుర్గాదేవి ప్రతిష్ట మహోత్సవాలు

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని విప్పలవలస గ్రామంలో దుర్గాదేవి ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భక్తులతో పాటు గ్రామ పెద్దలు, గ్రామకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్ కు 46 వినతులు

విశాలాంధ్ర -సీతంపేట: ఐటిడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి సోమవారం నిర్వహించారు. పుబ్బాడ గ్రామానికి చెందిన కె.పద్మ గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు.రాజమానుగూడ గ్రామానికి చెందిన సవర చిన్నారావు వరద గోడ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. చాపరాయిగూడ గ్రామానికి చెందిన సవర నవీన్ 1బి అడంగల్ ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. కుంభీ గ్రామానికి చెందిన కూరంగి రామారావు త్రాగునీటి బోరు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. రాయిమాను గూడ గ్రామానికి చెందిన సవర దీపిక గ్రామానికి సిసి రోడ్డు మరియు వీధిలో సిసి రోడ్లు మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డిఇఓ కుమార్, వెలుగు ఏపీడి, ఐసిడిఎస్ పిఓ రంగలక్ష్మి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

విశాలాంధ్ర -వి.ఆర్. పురం : దక్షిణ భారతదేశంలో సిపిఎం పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుంద రయ్య వర్ధంతిని ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనం గా నిర్వహించారు. విఆర్ పురం రాజీవ్ గాంధీ కూడలి లో ఉన్నటువంటి స్థూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు కుంజా నాగిరెడ్డి చేతుల మీదుగా జండా ఆవిష్కరించి, నాయకులు కార్యకర్తలు సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రేకపల్లిలోని పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలోఆ పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నేటి యువతరం నడవాలని , ఆస్తులు ఉన్న అన్ని వదులుకొని పేద ప్రజలకు సేవ చేయాలని ఆలోచనకు బీజం వేసి తన జీవిత ప్రయాణం కొనసాగించారని ఆ మహనీయుని ఆశయాల సాధనకై కార్యకర్తలు అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, ఎంపీపీ శ్రీమతి కారం లక్ష్మి, ఎంపీటీసీ పూనెం.ప్రదీప్ కుమార్, సర్పంచ్ కారం. బుచ్చమ్మ, వెట్టి.లక్ష్మి, మండల కమిటీ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, వద్లాది రమేష్, కమ్మనిచ్చు సత్యనారాయణ, చీరపు తాతబాబు, పోడియం శ్రీరామ్మూర్తి, జల్లి, సత్యనారాయణ, పులి బొజ్జి, కాంతారావు, రాజు, ప్రకాష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నా భూమి నాకుఇప్పించి న్యాయం చేయండి

పాలకొండ సబ్ కలెక్టర్ కు వేడుకున్న బాసంగి ఆడపడుచు

విశాలాంధ్ర-సీతంపేట: పార్వతీపురం మన్యంజిల్లా పాలకొండ రెవిన్యూ డివిజన్,జియ్యమ్మవలస మండలరెవిన్యూ అధికారుల నిర్వాహకంతో తనకు అన్యాయం జరిగిందని, తనతండ్రిభూమి తనకు ఇప్పించాలని ఒకమహిళ పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డికు గతనెల 28న, మరలా సోమవారం నాడు గ్రీవెన్స్ లో సీతమ్మపేట ఐటిడిఏ ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలిసి విన్నవించుకుంది. దీనిపై సబ్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి కూడా సానుకూలంగా స్పందించి పూర్తిస్థాయి నివేదికను తనకు ఇవ్వాలని, కోర్టులో కేసు ఉన్నసమయంలో 1బి చేసిన గ్రామ రెవిన్యూ అధికారిపై చర్యలు తీసుకోవడానికి వివరాలు పంపించాలని జియ్యమ్మవలస తహశీల్దార్ ను ఆదేశించారు. గ్రీవెన్స్ వివరాలు పరిశీలిస్తే జియ్యమ్మవలస మండలంలోని బాసంగి గ్రామానికి చెందిన ముద్దల గుంపస్వామినాయుడు 2008లో మృతి చెందారు. మృతిచెందిన తర్వాత రెవెన్యూ అధికారులు ఆయన కుమార్తె పోలిరెడ్డి రవణమ్మ,ఆయనకు మూడో భార్యగా వచ్చిన మువ్వల పార్వతమ్మల పేరుమీద ఫ్యామిలీ మెంబర్ ధ్రువీకరణ పత్రంను జారీచేశారు. దీంతో మువ్వల గుంపస్వామినాయుడుకు బాసంగి గ్రామంలో ఆయనపేరుమీద ఉన్న ఖాతా నెంబర్ 176లో పలు సర్వే నంబర్లుకు చెందిన 3ఎకరాల 46సెంట్లు భూమిని మొదట కూతురైన తనకుకాకుండా మూడోభార్య మువ్వల పార్వతమ్మ పేరిట పాస్ పుస్తకాలు, 1బి చేశారని కుమార్తె పోలిరెడ్డి రవణమ్మ ఫిర్యాదుచేశారు. దీంతోపాటు ఈభూమిలో కొంతకాలం తర్వాత మువ్వల పార్వతమ్మ మరిది కొడుకు మువ్వల జగన్నాథంనాయుడు పేరిట 1ఎకరా 66 సెంట్ల భూమిని కూడా గిఫ్ట్ డీడ్ చేశారని తెలిపారు.మువ్వల గుంపస్వామి నాయుడుకి సంబంధంలేని వ్యక్తికి గిఫ్ట్ డీడ్ చేయడంతో పోలిరెడ్డి రవణమ్మ తాను కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. కోర్టులో విచారణకూడా పూర్తయినది. త్వరలో తీర్పురానున్న నేపథ్యంలో గిఫ్ట్ డీడ్ 1ఎకరా 66సెంట్లుకు సంబంధించి ఇటీవల కొత్తగా బాసంగి గ్రామ రెవెన్యూ అధికారిగా విచ్చేసిన విఆర్ఓ గిఫ్ట్ డీడ్ భూమికి సంబంధించి డిజిటల్ 1బి ను ఫిబ్రవరి 2025లో చేశారు. కోర్టులో కేసు ఉన్న సమయంలోనే గిఫ్ట్ డిడ్ భూమికి సంబంధించి డిజిటల్ 1బి చేయడంపై సదరు విఆర్ఓ పై చర్యలు తీసుకోవాలని కూడా రవణమ్మ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు . మూడో భార్యగా వచ్చిన మువ్వల పార్వతమ్మ కూడా గుంపస్వామినాయుడు భూమిని కుమార్తె పోలిరెడ్డి రవణమ్మకు ఇవ్వాలని సబ్ కలెక్టర్ కు సోమవారం నాడు చెప్పడం గమనార్హం.గ్రీవెన్స్ లో క్షుణ్ణంగా అన్ని అంశాలు విన్న సబ్ కలెక్టర్ స్పందిస్తూ ఈ భూములకు సంబంధించి అమ్మకాలు జరగకుండా హెూల్డ్ లో పెట్టడానికి చర్యలు తీసుకుంటామని, కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత కోర్టు నిబంధనల మేరకు భూమిని పంపిణీ చేస్తామని తెలిపారు. కోర్టులో కేసు ఉన్న సమయంలో 1బి చేసిన రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రీవెన్స్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి వెళ్లి పూర్తిస్థాయి విచారణ చేయాలని కూడా ఆదేశించారు.దీనిపై పూర్తిస్థాయి నివేదికను సత్వరమే తనకు అందజేయాలని ఇవ్వాలని తహశీల్దార్ ను ఆదేశించారు. ..

అభివృద్ధి పనులకు సహకరించండి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: కూటమి ఆధ్వర్యంలో మండల స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి అధికార యంత్రాంగం వైపు నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తే మరింత ఫలితాలు సాధించగలమని, ప్రతి గ్రామంలోని వీధులకు సిసి రోడ్లు ఏర్పాటు చేయగలమని ఆ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ గొట్టాపు వెంకట్ నాయుడు, వెంకటరమణ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని ఎంపీడీవో రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మించింది అని, అలాగే కొన్నిచోట్ల స్థల వివాదాల నేపథ్యంలో పనులు అర్ధాంతరంగా ఉన్నాయని వాటిని పరిష్కారం చేస్తే సతశాతం పనులు పూర్తవుతాయని తెలిపారు. నర్సిపురం గ్రామంలో కొన్నిచోట్ల స్థలాల వివాదం ఉందని వాటిని పరిష్కరించాలని కోరారు.

ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ఆదివాసీలకు కల్పించాలి

విశాలాంధ్ర-సీతంపేట: నేడు జరగబోవు రాష్ట్రప్రభుత్వ కేబినెట్ సమావేశంలో ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్ లో షెడ్యూల్ ఏరియా ఆదివాసీల పోస్టు మినహాయించి నోటిఫికేషన్ విడుదల చేయాలి, గిరిజన ప్రాంతాల్లో నూటికి 100% గిరిజన ప్రాంతాల్లో గిరిజనులకు ఉద్యోగ కల్పన చేయాలనీ సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు, కార్యదర్శులు బిడ్డిక ఉమామహేశ్వరరావు, కొండగొర్రి భాస్కరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.దీనికోసం సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో శాంతియుత భారీ ర్యాలీ కార్యక్రమానికి తేదీ అనగా 27.05.2025 మంగళవారం నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యావత్ డీఎస్సీ అభ్యర్థులు, కాంట్రాక్టు ఉపాధ్యాయులు, భాష వాలంటీర్లు, ఉద్యోగ, నిరుద్యోగ, ఉపాధ్యాయ, అధికార, ప్రతిపక్ష రాజ కీయ పార్టీలు కలిసి శాంతియుత నిరసన ర్యాలీకి ఆదివాసీ జేఏసీ సీతంపేట పిలుపునివ్వడం జరుగుతుంది అని పత్రికా ప్రకటన తెలిపారు.

మృతుని కుటుంబాన్ని ఆర్టీసీ ఆదుకోవాలి

కుటుంబ సభ్యుల డిమాండ్

విశాలాంధ్ర-చింతపల్లి: ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో మృతి చెందిన నల్లల చంద్రరావు కుటుంబాన్ని ఆర్టీసీ అన్ని విధాల ఆదుకోవాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మన్య ప్రాంతంలో ద్విచక్ర వాహనాలు కలిగిన వారం దరికీ చిర పరిచితునిగా మంచి గుర్తింపు కలిగిన యువకుడిగా పేరొందిన పెంటపాడు గ్రామానికి చెందిన నల్లల చంద్రరావు భార్యాబిడ్డలతో కలసి ఆదివారం ద్విచక్ర వాహనంపై రజస్వల కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రౌరింతాడ గ్రామ సమీపంలో చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన రహదారిలో చోటు చేసుకున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ దుర్ఘటనలో చంద్రరావు ప్రాణాలు కోల్పోగా భార్యాబిడ్డలు తీవ్ర గాయాలతో విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మృతుడు చంద్రరావు పార్థివదేహానికి తన స్వగ్రామమైన పెంటపాడులో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, అభిమానుల అశ్రునయనాల మధ్య సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూద్విచక్ర వాహనాల మెకానిక్ గా రెక్కల కష్టం పై కుటుంబాన్ని పోషిస్తూ, ఈ ప్రాంతంలో మెకానిక్ చంద్రరావు గా పేరొందిన నల్ల చంద్రరావును ఆర్ టీ సీ బస్ మృత్యు రూపంలో వచ్చి కబళించడంతో ఆ కుటుంబం చిన్నాభిన్నం అయిందన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే చంద్రరావు ప్రాణాలు కోల్పోయాడని, భార్య, సోదరుని కుమారుడు ఆసుపత్రి పాలయ్యారని, అభం శుభం ఎరుగని చంద్రరావు కుమార్తెలు ఇరువురు తండ్రి లేక తల్లడిల్లుతున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులలో ఆ కుటుంబాన్ని ఆర్టిసి అన్ని విధాల ఆదుకోవాలని ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.

21 నుండి యోగా మాసోత్సవం



విశాలాంధ్ర-పార్వతీపురం: యోగా మాసోత్సవంను ఈ నెల 21వ తేదీ నుండి నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆదేశించారు. వివిధ అంశాల పట్ల జిల్లా కలెక్టర్లతో ప్రధాన కార్యదర్శి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వరకు యోగా మాసోత్సవం జరుగుతుందన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గ్రామ, మండల స్థాయి నుంచి కార్యక్రమం చేయాలన్నారు. యోగా మాసోత్సవంలో భాగంగా వివిధ స్థాయిలలో వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలను సన్నద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ప్రజల అభిప్రాయాలు మేరకు సేవలు మెరుగు పరచాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోబిక, జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎస్. భాస్కరరావు, డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం. సుధారాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ఇ రమాజ్యోతి, ఇన్ ఛార్జ్ జిల్లా మత్స్య శాఖ అధికారి టి. సంతోష్ కుమార్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డా. టి. జగన్మోహన రావు, పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పేజి : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
మంగళవారం 20, మే 2025

తుతు మంత్రంగా పాడేరు మినీ మహానాడు

కొంతమంది సీనియర్లు మినీ మహానాడుకు దూరం
నేటికీ కొంతమంది సీనియర్లను, కార్యకర్తలను కార్యక్రమాలకు కలుపుకొని ఇంచార్జి అంటూ ఆరోపణలు

విశాలాంధ్ర-పాడేరు: తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది, పార్టీ విశిష్టత, పార్టీ నిర్మాణం తెలుగోడి గొప్పతనం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలువెత్తు నిదర్శనంగా చాటుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న మహా నాడు కార్యక్రమాన్ని ఒక పండగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తూ రాష్ట్ర నలురీలల నుండి మొదలు కొని జాతీయ స్థాయి తెదేపా , నాయకులు, కేంద్రా కమిటీ నాయకులు, ముఖ్య మంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , ఎం పి లు, వివిధ రకాల ఛైర్మెన్లు, డైరెక్టర్లు, నామినేటెడ్ పదవులు ఉన్నవారితో పాటు కార్యకర్తలు అభిమానులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేస్తారు. కాగా మహానాడు కార్యక్రమానికి సంఘీభావంగా తెలుపుతూ ఆయా నియోజక వర్గంలో అందరినీ కలుపు కొంటూ నియోజక వర్గం ఇంచార్జీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించాలని హైకమాండ్ ఆదేశాలు జారీ చేసి ఉన్నపటికీ జిల్లా కేంద్రం పాడేరు నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన మినీ మహానాడు తూతూ మంత్రంగా జరిగిందని కార్యకర్తలే చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. పాడేరు నియోజకవర్గంలో 318భూత్ ఇన్చార్జిలు, 72 మంది యూనిట్ ఇన్చార్జిలు,10 మంది క్లస్టర్ ఇంచార్జు, 5 మంది మండల అధ్యక్షులు, ఇలా అన్ని కమిటీల నాయకులు ఉండగా సోమవారం నిర్వహించిన మినీ మహానాడుకు కనీసం పట్టుమని 500 మంది కూడా హాజరు కాకపోవడం, అలాగే గతంలో పార్టీ కోసం అహర్నియాలో కష్టపడిన వ్యక్తులను పక్కనపెట్టి గత వైసీపీ ప్రభుత్వంలో కొనసాగిన కొంతమంది వ్యక్తులను తీసుకొని నేడు వారితో కార్యక్రమాలను చేయడం పట్ల అటు సీనియర్లు గతంలో పార్టీ కోసం పనిచేసినటువంటి కార్యకర్తలు ఇంచార్జి బాధ్యతలు చేపడుతున్న గిడ్డి ఈశ్వరి వ్యవహార శైలి పై మండి పడుతున్నారు. గతమునుండే గిడ్డి ఈశ్వరి నిర్వహిస్తున్న ఏ కార్యక్రమానికి కూడా సీనియర్ నాయకులు కలిసికట్టుగా చేసినటువంటి దాఖలు లేవు అలాగే సీనియర్లను కలుపు కొని చేయాల్సిన కార్యక్రమాలు కూడా సీనియర్లు కనిపించక పోవడం చాలా విడ్డూరంగా ఉంది. పార్టీ సీనియర్లు రాష్ట్ర నాయకులకు అలాగే పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలకు మినీ మహానాడుకు సమాచారం లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. అలాగే మహానాడులో బాబుతో కలిసి పార్టీకి రాజీనామా చేస్తామని పలువురు కార్యకర్తలు అంటున్నట్లు ఆరో పణలు వస్తున్నాయి.ఏది ఏమైనా పాడేరు నియోజకవర్గంలో వర్గ పోరు ఎక్కువగా ఉందని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పాడేరు నియోజకవర్గంలో అన్ని పార్టీల కన్నా తెలుగుదేశం పార్టీకి అటు కార్యకర్తలు నాయకులు భారీ స్థాయిలో ఉన్నప్ప టికీ సుమారుగా 1000 నుండి 2000 మందితో జరగాల్సిన మినీ మహానాడు తూతూ మంత్రంగా కొంతమందితో నిర్వహించడంపై పలువురు కార్యకర్తలు అసహన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కనుక కొనసాగితే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు కూటమి పార్టీ అయినా తెలుగుదేశం గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలైనట్లు స్థానిక సంస్థ ఎన్నికలు కూడా తుస్సుమంటుందని కార్యకర్తలే మాట్లాడుకోవడం కొసమెరుపు. అలాగే ఇంచార్జి గిడ్డి ఈశ్వరి పై సీనియర్ నాయకులు మొదటినుండే గురుగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా పాడేరు నియోజకవర్గంలో వర్గపోరుతో కార్యకర్తలునలిగిపోతున్నారని ఆ పార్టీ కార్యకర్తలే నేడు మాట్లాడుకుం టున్న పరిస్థితి. పాడేరు నియోజకవర్గంపై అధిష్టానం ఆలోచన చేసి అటు సీనియర్ నాయకులను ఇటు ఇంచార్జి నీ ఒక్కటిగా చేసి రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలైనా కూటమి పార్టీ నిలబెట్టిన వ్యక్తులను గెలిపించుకొని రాబోయే ఎన్నికలకు పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలు మేదవి వర్గాలు అంటున్నాయి ఆ దిశగా అధిష్టానం ఆలోచిస్తుందో లేదో వేచి చూద్దాం మరి.

పాకిస్తాన్ ఉగ్ర మూకలకు ఆపరేషన్ సింధూర్ ఓ గుణపాఠం

గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి: ఆపరేషన్ సింధూర్ లో ప్రతిభ కనబరిచిన త్రివిధ దళాలకు చెందిన ప్రతి ఒక్కరికి తిరంగా యాత్ర ద్వారా సంఘీభావం తెలపడం సంతోషంగా ఉందని బిజెపి సీనియర్ నాయకుడు గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురసా ఉమామహేశ్వర రావు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సంఘీభావంగా చింతపల్లి మండల కేంద్రంలో కూటమి పార్టీలకు చెందిన నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తిరంగా యాత్ర నిర్వహించారు ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వర రావు, పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చల మంగతల్లి లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్ర మూకల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు త్రివిధ దళాలకు చెందిన సైనికులు చూపిన చొరవ అభినందనీయం అన్నారు. దేశ రక్షణ లక్ష్యంగా సైనికులు చూపుతున్న ధైర్య సాహసాలకు దేశంలో ఉన్న భారతీయులంతా తిరంగా యాత్రలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వారితోపాటు గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కదుళ్ళ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బొండ్ల చిరంజీవి, బీజేపీ పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ పండ ఈశ్వర్ రావు, బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాగిన బాలకృష్ణ, నరేంద్ర ప్రసాద్, మర్రి శాంబశివరావు, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షులు సోమలింగేశ్వరరావు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు వంటరి చిన్నారావు, మండల కార్యదర్శి మాతే లక్ష్మణ రావు, కిముడు రాంబాబు, ఉల్లి రమణ, కిముడు లక్ష్మణ రావు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దోమలు బాబోయి దోమలు

విశాలాంధ్ర-జి.మాడుగుల: జి.మాడుగుల మండల కేంద్రంలో దోమల బెడదాతో ఇక్కట్లు పడుతున్నామని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. 516ఈ జాతీయ రహదారి నిర్మాణంతో రహదారి డ్రైనేజీ పనులు సకాంలో పూర్తి చేయనందుకే ఈ పరిస్థితి కారణమని చెబుతున్నారు. వాటిలో నీరు నిలువ ఉండంతో దోమలు అక్కడే తిష్టవేసి జనవాసలపై దాడు చేస్తోందని ఆరోపిస్తున్నారు. రాత్రుల్లో ఇంట్లో దోమలు సమస్యలతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొటున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్యాధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

మళ్లీ ఎన్నికలు వచ్చే వరకు గిడ్డి ఈశ్వరే పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి

మహానాడులో ఆ పార్టీ అరకు పార్లమెంట్ పరిశీలకులు హర్షవర్ధన్ ప్రసాద్

విశాలాంధ్ర-పాడేరు: మళ్లీ ఎన్నికలు వచ్చేవరకు పాడేరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీకి ఇన్చార్జిగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరే కొనసాగుతారని ఆ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు శ్రీ హర్షవర్ధన్ ప్రసాద్ వెల్లడించారు. పాడేరులోని కాఫీ హౌస్ లో మినీ మహానాడును సోమవారం ఆ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హర్షవర్ధన్ ప్రసాద్ ప్రారంభోత్సవ ఉపన్యాసం చేశారు. పాడేరు నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త బాధ్యతను గిడ్డి ఈశ్వరిరే తీసుకుంటారని తెలిపారు. రెండు మూడు రోజుల్లో పార్టీ సంస్థాగత కమిటీలకు సంబంధించిన జాబితా తెలుగుదేశం పార్టీ వెబ్సైట్లో ఉంచుతారని ఆయన వెల్లడించారు. పార్టీ ఏర్పాటుచేసిన సంస్థాగత కమిటీల్లో సందేహాలు ఉన్నా పార్టీ క్రియాశీలకంగా వ్యవహరించని సభ్యులు ఉన్నా సభ్యత్వాలు నమోదు చేయని సభ్యులు ఉన్నా మీ అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులను నియమించిన సరే మళ్లీ దానిపై శ్రేణులు అభిప్రాయాలను తెలియజేయవచ్చని సూచించారు. అటువంటి సంఘటన ఎదురైతే ఖచ్చితంగా క్రమశిక్షణ చర్యలు పార్టీ తీసుకుంటుందన్నారు. రాబోయే నాలుగేళ్ల లేదా ఎన్నికలు వచ్చే వరకు గిడ్డి ఈశ్వరిరే పాడేరు నియోజకవర్గానికి ఇన్చార్జిగా ఉంటారని ఆమెపైనే శ్రేణుల భవిష్యత్తు, పార్టీ భవిష్యత్తును ఉంచుదామని ఆయన పేర్కొన్నారు. పువ్వులైన రాళ్లయిన ఆవిడకే వేద్దామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ సీనియర్ నాయకుల నుండి కార్యకర్తల వరకు ఆమె వెంట నడుచుకోవాలని ఆయన అన్నారు పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే సర్వత్రిక ఎన్నికలకు స్థానిక సంస్థ ఎన్నికలు విజయకేతం ఎగర వెయ్యాలని అందరూ కలిసికట్టుగా పార్టీ బాలోపేతానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 4,215.30 కోట్లతో పిఎల్ క్రెడిట్ ప్లాన్ ఆమోదం

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలో రూ. 4,215.30 కోట్లతో పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి) 2025-26ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ విడుదల చేశారు. నాబార్డ్ రూపొందించిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (పిఎల్‌పి) 2025%-%26 సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా పారిశ్రామిక ప్రమోషన్ కమిటీ సమావేశంలో విడుదల చేశారు. పిఎల్‌పి 2025%-%26లో జిల్లా క్రెడిట్ సామర్థ్యం, సమగ్ర గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేశారు. ప్రాధాన్యతా రంగాలకు రుణాలు పెంచడం, మౌలిక సదుపాయాల అంతరాలను తగ్గించడం, స్థిరమైన - స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ఈ ప్రణాళికలో ప్రాధాన్యత ఇచ్చారు. జిల్లాలో ప్రధాన పంటలు వరి (0.75 లక్షల హెక్టార్లు), మొక్కజొన్న (0.11 లక్షల హెక్టార్లు), పత్తి (0.10 లక్షల హెక్టార్లు) ఉన్నాయి. మొత్తం రుణ సామర్థ్యం రూ.4,215.30 కోట్లు, ఇందులో మౌలిక సదుపాయాలు మరియు అనుబంధ రంగాలకు రూ.3,316.04 కోట్లు, ఎంఎస్ఎంఇ లకు రూ.386.69 కోట్లు, గృహనిర్మాణంకు రూ.221.40 కోట్లు, విద్యకు రూ.21.68 కోట్లు, ఎగుమతి క్రెడిట్ రూ.5.10 కోట్లు, పునరుత్పాదక ఇంధనంకు రూ.25.24 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలకు రూ.107.24 కోట్లు, ఇతర రంగాలకు రూ.131.90 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ ప్రణాళికలో రంగాలవారీ క్రెడిట్ విభజనలో పంట రుణాలకు రూ.2,379.50 కోట్లు, అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ రుణాలకు రూ.937.54 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.179.43 కోట్లు, వ్యవసాయ-అనుబంధ కార్యకలాపాలకు రూ.88.10 కోట్లు కేటాయించడం జరిగింది. పిఎసిఎస్ ఆధునీకరణ, అభివృద్ధి., బహుళ-సేవా కేంద్రాలు (ఎంఎస్సీ)గా అప్‌గ్రేడ్ చేయడానికి మద్దతు, ఎఫ్ పిఓల బలోపేతం-సామర్థ్య నిర్మాణం, ఆర్థిక అనుసంధానం, నాబార్డ్ అనుబంధ సంస్థల ద్వారా మద్దతుకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. జీవనోపాధి కార్యక్రమాల క్రింద స్వయం సహాయక సంఘాలు, మహిళలు, నిరుద్యోగ యువతకు నైపుణ్యం కల్పించడం, స్థిరమైన వ్యవసాయం కింద వ్యవసాయ-పర్యావరణ పద్ధతుల కోసం జీవా ప్రాజెక్ట్ అమలు చేయడంకు చేర్చడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ జిల్లాలో వివిధ రంగాల్లో సామర్థ్యాన్ని పెంచడానికి సహాయపడుతుందని అన్నారు. ఎఫ్ పిఓ లను ప్రోత్సహించడం, ఏడాది పొడవునా ఆదాయం కోసం స్థిరమైన వ్యవసాయం, స్వయం సహాయక సంఘాలు, జాయింట్ లయబుల్ గ్రూప్ లను బలోపేతం చేయడం, పంటల తర్వాత మౌలిక సదుపాయాలు, పిఎం-ఎఫ్ఎంఈ, పిఎంఈజిఎఫ్, పిఎం విశ్వకర్మ ద్వారా గ్రామీణ సంస్థలను ప్రోత్సహించడం వంటి వాటిని ప్రాధాన్యత కలిగిన రంగాలుగా తీసుకున్నామని అన్నారు. 2023%-%24 కార్యాచరణ ప్రణాళికలో, క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి 168% సాధించామని, 3.2 లక్షలకు పైగా పిఎంజెడివై ఖాతాలు తెరిచామని, నిరర్థక ఆస్తులను 1.6% వద్ద తగ్గించడం జరిగిందని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి దినేష్ కుమార్ రెడ్డి తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో అభివృద్ధి కోసం సంస్థాగత క్రెడిట్‌ను అమలు చేయడానికి పి.ఎల్.పి 2025-26 ఒక వ్యూహాత్మక మార్గదర్శి అని అన్నారు. వ్యవసాయం, జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, సమ్మిళిత మరియు స్థిరమైన వృద్ధికి సమన్వయ ప్రయత్నాలను తెలియజేస్తుందన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు, జిల్లా పరిశ్రమల అధికారి కరుణాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ విజయ స్వరూప్ హాజరయ్యారు.

ఎంఎస్ఎంఈ పార్కులపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ పరిధిలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీచేసిన సంగతిని గుర్తుచేశారు. అందులో భాగంగా పాలకొండలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, త్వరలో పార్వతీపురంలో ఏర్పాటు చేసుకోబోతున్నా మన్నారు. మిగిలిన సాలూరు, కురుపాం నియోజక వర్గాలలో స్థలాలు గుర్తించినప్పటికీ, ప్రారంభించుకోవలసి వుందని కలెక్టర్ తెలిపారు. పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్థితిని సమీక్షిస్తూ శిక్షణ పొందిన లబ్ధిదారుల డేటాను వేరు చేసి సంబంధిత ఎంపిడిఓ, ఎపిఎం, క్లస్టర్ కోఆర్డినేటర్లు మరియు సంక్షేమ సహాయకులకు తెలియజేయాలని ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సర్వేలో మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని అందరు ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు సచివాలయాల సెక్రటరీలను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ గడువులోగా పూర్తిచేశారన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్ (ఎస్.డి.పి) ద్వారా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి సంబంధిత అధికారులు ఆమోదం తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి ఈ నెల 15వ తేదీ వరకు మొత్తం 97 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వాటిలో ఎపిపిసిబి వద్ద మూడు, ఫ్యాక్టరీల వద్ద ఒకటి, లీగల్ మెట్రాలజీ విభాగం వద్ద మూడు వెరసి మొత్తం ఏడు పెండింగు మినహా మిగిలిన 90 దరఖాస్తులకు ఆమోదం తెలిపినట్లు పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ కలెక్టరుకు వివరించారు. అలాగే 2022 ఏప్రిల్ 4 నుంచి ఇప్పటి వరకు 398 అనుమతులు జారీ కాగా, వాటిలో వ్యవసాయ %ఇ% ఆహార ఆధారిత పరిశ్రమలు 39, జనరల్ ఇంజనీరింగ్ 3, ఖనిజ ఆధారిత 2, చెక్క ఆధారిత ఉత్పత్తులు 1, పేపర్ ఆధారిత ఉత్పత్తులు 6, రవాణా రంగం 5, సర్వీసింగ్ సెక్టార్లు 33, ఇతర తయారీ కేంద్రాలు 3, ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ యూనిట్లు 3 వెరసీ మొత్తం 94 యూనిట్లు గ్రౌండింగ్ అయినట్లు చెప్పారు. పిఎం విశ్వకర్మ కింద జిల్లా వ్యాప్తంగా 25,493 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1,253 మందికి శిక్షణ ఇచ్చామని, 76 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. మిగిలినవి వివిధ స్థాయి పరిశీలనల్లో ఉన్నాయని తెలిపారు. పిఎంఈజిపి పురోగతి స్థితిని సమీక్షించిన కలెక్టర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని కూడా తీసుకొని వారి ద్వారా ఎంప్లాయిమెంట్ జనరేషన్ కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి కరుణాకర్, సహాయ సంచాలకులు పి. సీతారాము, రామకృష్ణ, ఐపిఓ కిరణ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్. భాస్కర రావు, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎన్. విజయ్ స్వరూప్, నాబార్డ్ ఏజిఎం దినేష్, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మలక్షిపురం గ్రామదేవత పండుగకై అదనపు బస్సులు వేయండి..

విశాలాంధ్ర-పార్వతీపురం: గుమ్మలక్ష్మీపురం గ్రామదేవత శ్రీశ్రీశ్రీ వేపారమ్మతల్లి పండుగని మండలకేంద్రం గుమ్మలక్ష్మీపురంలో గతమూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ముఖద్వారం గుమ్మలక్ష్మీ పురంకు జిల్లాకేంద్రానికి, జిల్లాలోని పలు మండలాలకు ఎంతో సత్సం బంధాలు ఉన్నాయి. దీంతోపాటు గుమ్మలక్ష్మీపురంలో సోమ, మంగళ, బుధ వారాల్లో జరిగే పండగకు పెద్దఎత్తున బంధువులు, స్నేహితులు హాజరవుతున్నారు. ఒక్కో కుటుంబం లక్షలాది రూపాయలను పండుగకు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి గ్రామదేవత పండుగకు పార్వతీపురం జిల్లా నుండి ఎటువంటి అదనపు ఆర్టీసీ సర్వీసులు వేయక పోవడంతో ప్రయాణికులు ప్రైవేటు వాహమాలను ఆశ్రయించి తరలివెళ్తున్నారు. గుమ్మలక్ష్మీ పురం వెళ్ళాలంటే రహదారి ఎక్కువగా మలుపులతో కూడి ఉండటం వలన పండుగకు వెళ్లేవారు బితుకు బితుకు మంటూ పండుగకు వెళుతున్నట్లు తెలిపారు. సాలూరులో మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఉండటం, ఆమె ఆదేశాలతో జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే.గుమ్మలక్ష్మీపురం మండలకేంద్రంలో జరిగే ఈపండుగలో కూడా అధికార పార్టీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఉంటున్న సంగతినీ అధికారులు మర్చిపోయారా అని పండుగకు వెళ్లేవారు గుసగుసలాడుకోవడం వినిపించింది. అమ్మవారి పండుగకు అదనపు బస్సులు వేయరాఅని పండగకు వెళ్ళేజనాలు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో సాలూరులో జరిగే శ్రీ శ్యామలాంబ తల్లికి అది, సోమవారాల్లో 120బస్సులను, మంగళవారం 500 బస్సులు వేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. పార్వతీపురం నుండి సాలూరుకు ప్రతీఐదునిమిషాలకు ఒక బస్సు వేసినట్లు ఆర్టీసీఅధికారులు తెలియజేస్తూ, ప్రయాణికులు బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం నుండి అంతేదూరంలో ఉన్న ఐటిడిఏ మండలాల్లో అత్యంత కీలకమైన గుమ్మలక్ష్మీపురంకు అందులో ఒకటోశాతం, రెండోశాతం బస్సులువేస్తే ఎంతో బాగుంటుందని పండగకు వెళ్ళే ప్రయాణికులు, వాహనదారులు, బంధువులు,ఆడపిల్లలు తెలియ ఎజేస్తున్నారు. కనీసం నేడు మంగళవారం అయిన అదనపు ఆర్టీసీ సర్వీసులు నడిపి ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించి ప్రమాదాలకు గురికాకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. సోమవారం ఎన్నో ఇబ్బందులుపడి పండగకు స్వగ్రామం జిఎల్ పురం వెళ్లినట్లు వృద్ధులు,మహిళలు, పిల్లలు తెలిపారు. ఎండలతీవ్రత ఎక్కువగా ఉందని, దూర ప్రాంతాల్లోనుండి గ్రామదేవత పండుగకు తప్పనిసరిగా రావాలనే ఇన్నిఇబ్బందులు పడివస్తున్నట్లు పలువురు తెలిపారు. ఇప్పటికయినా అధికారులు గుర్తించి మంగళ, బుధవారాల్లో అదనపు బస్సులు నడిపి ఇబ్బందులు లేకుండా చూడాలని వారంతా కోరుతున్నారు. జిల్లామంత్రికి ఇచ్చే ప్రాధాన్యతలో ఒకటో శాతం గుమ్మలక్ష్మీపురంకు ఇవ్వాలని వారంతా అంటున్నారు. మైదాన ప్రాంతాల్లో జరిగే పండుగలు కంటే ట్రైబల్ ప్రాంతాల్లో జరిగే పండుగలు బాగా జరుగుతాయని, పెద్దఎత్తున జనాలు పాల్గొంటారని తెలిపారు.